తల్లిదండ్రుల్ని పంచుకున్న కొడుకుల దగ్గర ఆ ముసలి దంపతులు ఎలా ఉన్నారు?

ఎస్.జయంతి కథ

# ఆఖరి మజిలీ


"నాదేమంత పెద్ద బిజినెస్ కాదు. మీకు తెలుసు. మామూలు చిన్న టైలరింగ్ షాప్. ఇప్పుడు వీధికి రెండు మూడు షాపులయ్యాయి. ఏదో పొట్ట గడవటానికి నాలుగు డబ్బులొస్తాయంతే"

మాటలాపి మిగతా వారివైపు చూశాడు తిరుపతి. ఆ ఉపోద్ఘాతం ఎందుకో అక్కడున్న వారందరికీ తెలుసు.

"కనీసం పెళ్ళిళ్ళు పండుగల సీజన్లోనైనా ఎక్కువ గిరాకీ రావొచ్చు. మరి నాదో ఎండాకాలమైన, వానాకాలమైన ధరలు పెరిగినా తగ్గినా ఒకేరకమైన భత్యం. ఒక్కోసారనిపిస్తుంది. నా ఉజ్జోగం కన్నా నీ పనే బాగుంటుందని" వెంటనే అన్నాడు శ్రీనివాస్.

మాటకు మాట అందించిన భర్తవైపు మెచ్చుకోలుగా చూసింది లలిత. అసలు విషయంలోకి రాకుండా డొంక తిరుగుడు తిరుగుతున్న వారి పద్ధతికి చిరాకేసి "మీ మీ విషయాలు తరువాత. ఇప్పుడేమంటారు" అడిగింది పద్మ.

తిరుపతి, శ్రీనివాస్, పద్మ ముగ్గురు సంతానం రామలక్ష్మి, పాండురంగలకు. గుమాస్తా ఉద్యోగం. రెండెకరాల పొలం, చిన్న పెంకుటిల్లు ఇవి తప్ప మరే ఆస్తిపాస్తుల్లేవు. కొడుకులిద్దరిని ఒకదారికి తేవటానికి చాలా కష్టపడ్డారాయన. అతని చిన్నప్పుడే తల్లిదండ్రులు పోయారు. వారాలుచేసి చదువుకొని ఆ మాత్రం సంపాదించటానికి, పిల్లల్ని చదివించటానికి రాత్రింబగళ్ళు శ్రమించాడు. పెద్దాడు తిరుపతి టెన్త్ ఫెయిలయ్యి టైలరింగ్



నేర్చుకున్నాడు. చిన్నాడు శ్రీనివాస్ టిటిపి చేసి టీచరయ్యాడు. కొడుకులు ఆ స్థాయికి, కూతురు పద్మ పెళ్ళికి ఉన్న ఆ కొంచెం ఆస్తి కర్పూరమైంది. దానితోపాటు వయసూ అయిపోయి రిటైర్‌మెంట్ వచ్చేసింది. పాండురంగం, రామలక్ష్మిల వంట్లోని చురుకుదనం, శక్తి, ఉత్సాహం అంతా కరిగిపోయాయి.

తండ్రి తెచ్చేస్తున్నంతకాలం ఏ బాధా రాలేదు. ఉమ్మడిగానే బ్రతికారు. కుటుంబ భారం తమపై పడగానే స్వార్థం తలెత్తింది. లాభనష్టాలు బేరీజు వేసుకొని విడిపోవాలనుకున్నారు. రెక్కలు రాగానే గూటిని వదిలిపోవటం పక్షి నైజమైతే ఒకే గర్భాన్నుండి ఒకే రక్తాన్ని పంచుకుపుట్టి సంవత్సరాల తరబడి కలిసి ఉండి అవకాశం రాగానే వేరవటం అనాదిగా వస్తున్న పద్ధతే.

హు— అవసరాల కోసం ఏర్పరచుకున్న అనుబంధాలివి.

వాళ్ళుండేది పల్లెటూరు. తిరుపతి జహీరాబాద్‌లో షాప్ పెట్టుకున్నాడు. శ్రీనివాస్ ఉద్యోగం కూడా జహీరాబాద్‌లోనే. ఐదు కిలోమీటర్ల దూరం రోజూ సైకిళ్ళపై వెళ్ళి వచ్చేవారు. ఇప్పుడు ఇళ్ళు తీసుకున్నారు. అయితే ప్రస్తుతం సమస్య వృద్ధాప్యంలో వున్న తల్లిదండ్రుల్ని ఎవరు చూడాలన్నది. పెద్దవాడు కాబట్టి ఆ బాధ్యత తిరుపతే తీసుకుంటాడని చూస్తున్నాడు శ్రీనివాస్. ఆ ఆలోచనను మొదటే పసికట్టాడు తిరుపతి.

''మనిద్దరమే సంతానం కాబట్టి ఈ బాధ్యత మనిద్దరిది. ఇద్దరం సమానంగా పంచుకోవాలి. ఆరునెలలు నా దగ్గర, మరో ఆరు నెలలు నీ దగ్గరా ఉంటారు. ఏమంటావు'' అడిగాడు తిరుపతి.

కొద్దిక్షణాలు ఆలోచించాడు శ్రీనివాస్. వచ్చినప్పుడల్లా బట్టలు పెట్టాలి. ఇల్లు చిన్నది. ఇద్దరిని ఒకేసారి ఉంచుకోవటం ఇబ్బంది. పర్మినెంట్‌గా ఏ ఒక్కరి బాధ్యతో తీసుకుంటే బెటరు.

''ఊహూ అలా బాగుండదు. మనం ఉండేది ఒకే ఊరిలో. పూర్తిగా ఏ ఒక్కరినో మన దగ్గర పెట్టుకుందాం''

ఈ ప్రపోజల్ నచ్చింది తిరుపతికి. అతను ఇంకేదో అనబోయేంతలో ''కన్నవారిని చూడటంలో కూడా వంతులా. ఇద్దరికి తిండిపెట్టే స్థితిలో లేరా?'' కోపంగా అడిగింది పద్మ.

''ఆ... గట్టు మీద కూర్చుని ఎన్నయినా చెప్పొచ్చు. అంత ప్రేమయితే నువ్వే తీసుకుపోరాదు'' పెద్ద వదిన గొణుగుడు విని అటూ ఇటూ పోయి అది తన నెత్తిపైకి వస్తుందేమోనన్న భయంతో మరి కిమ్మనలేదు పద్మ.

ఆ సంభాషణంతా వింటూ నోరు మెదపలేదా దంపతులు. కొడుకులకు తాము భారమయ్యామనే నిజం వారి మనసులను కలచివేస్తుంది.

ఎక్కడో పుట్టి మూడు ముళ్ళతో నూరేళ్ళ అనుబంధం ఏర్పరచుకొని ప్రేమానురాగాలను పెంచుకుంటూ పిల్లలతో ఆశలతో కట్టుకున్న పూపొదరిల్లు లాంటి ఆ చిన్న సామ్రాజ్యం ముక్కలవుతుంటే గుండె ముక్కలవుతునట్టు భావన చూడటం తప్ప మాట పెగల్లేదు.

తలతిప్పి రామలక్ష్మివైపు చూశాడు పాండురంగం. ఆ చూపులో—

''చూశావా లక్ష్మీ! మన వరాల మూట, నోముల పంట. కొడుకులున్నారని ఏ చీకూ చింతా ఉండదని, కొడుకులు మూలధనమని మురిసిపోయాం. ముసలితనంలో వాళ్ళ కాళ్ళతో మనం

నడవాలని, వాళ్ళ కళ్ళతో లోకం చూడాలని ఎన్నెన్నో కలలు కన్నాం. ఇప్పుడు చూడు భుజాల మీద ఎత్తుకొని ఆడించి పెద్దచేసిన మనమే వారికి భారమయ్యాము'' అన్న భావముంది.

అది చదవలేనట్టు తలదించుకుంది.

''అమ్మా నువ్వెవరి దగ్గరుంటావ్''

కొడుకులిద్దరివైపు చూసింది రామలక్ష్మి. తిరుపతి తెలుపు. శ్రీనివాస్ నలుపు. పెద్దాడిది పలుచటి జుత్తయితే, చిన్నాడిది ఉంగరాల జుత్తు. ఒకరు పొడవు మరొకరు పొట్టి. అయినా ఏ రోజు తనకీ తేడాలు కనిపించలేదు. ఇద్దరినీ తొమ్మిది నెలలు మోసింది. కనడానికి నానాయాతన పడింది. అందచందాలు చూడకుండా ఇద్దరికీ సమానంగా స్తన్యాన్ని అందించింది. పెద్దాడు పొత్తిళ్ళలో ఉండి పాలు తాగకపోతే కొండ నడచి వస్తానని మొక్కుకొని 'తిరుపతి' అని పేరు పెట్టుకుంది.

శ్రీనివాస్ గాలిపటాలు ఎగరేస్తూ పడి కాలు విరగ్గొట్టుకుని బాగయితే సంవత్సరమంతా ఉపవాసం చేసి ఎడమచేత్తో అన్నం తిని తిరుమలకు వెళ్ళి తలనీలాలు ఇచ్చింది.

ఇద్దరినీ కడుపులో పెట్టుకొని కాపాడుకుంది. సమానమైన ప్రేమను పంచి ఇచ్చింది. ఒకరెక్కువ ఒకరు తక్కువ కాదు. ఇద్దరూ తనకు గారాల బిడ్డలే రెండు కళ్ళలాంటివారే. ఎవరి దగ్గరున్నా తనకంతే కదా!

ఆమె మాట్లాడకపోవటంతో—

''అమ్మ నా దగ్గరుంటుంది నాన్నను నువ్వు తీసుకుపో'' తేల్చేసాడు తిరుపతి.

కన్నరుణం అలా వస్తువులను పంచేసుకున్నట్టు పంచుకొని, వంతులు వేసుకొని తీర్చుకోబోతున్నారు. ఈ సమస్య ఇంత తేలికగా తేలిపోయినందుకు కొడుకు కోడళ్ళు సంతోషిస్తే—

ఏదో వ్యధ, తెలిని విచారంతో బరువెక్కాయి ఆ ముసలి హృదయాలు.

* * *

''ఛీ పాడు ఆడజన్మ చచ్చేంతవరకూ చాకిరి తప్పదు'' విసుక్కుంటూ కడిగిన సామాన్లను అలమారాలో బోర్లించసాగింది రామలక్ష్మి. కొడుకింటికి వచ్చి నాలుగు నెలలవుతుంది. మొదట ఊరికే తిని



### టైప్

''డార్లింగ్... నేను టైప్ బాగా కొట్టానా?'' మురుస్తూ అడిగింది స్టెనో.

''అరె... మొత్తం 20 తప్పులే వున్నాయ్. వెరీగుడ్ బాగా కొట్టావ్?'' అన్నాడు మేనేజర్.

''థాంక్యూ... డార్లింగ్. నువ్వు వెరీగుడ్ అంటే రెండో లైను కూడా టైప్ చేస్తా'' చెప్పి వెళ్ళిపోయింది స్టెనో.

—పద్మశ్రీ (మాణిక్యారం)

కూర్చోలేక చిన్నచిన్న పనులు చేయటం మొదలుపెట్టింది. క్రమంగా ఇంటిపనుల్లో సగం బరువు ఆమెపై పడింది. వంతులవారీగా పనులొచ్చాయి. పార్వతి వంటచేస్తే పైపనంతా రామలక్ష్మి చూసుకోవాలి. అలవాటున్న పనులే అయినా వయసు పైబడటంతో త్వరగా అలుపు వచ్చేస్తుంది.

మధ్యాహ్నపు భోజనానికి వచ్చాడు తిరుపతి.

"అన్నం పెట్టనా బాబు" చేస్తున్న పని మధ్యలో వదిలేసి అడిగి పెట్టబోయేంతలో సుడిగాలిలా వచ్చి రామలక్ష్మి చేతిలోని కంచం లాక్కుంది పార్వతి.

"మీ చేతులు బాగాలేవు నేను పెడతా"

ఆ చర్యకు మ్రాన్పడిపోయింది రామలక్ష్మి. పార్వతి ప్రవర్తనకు కొడుకు మూసీ చూడనట్టు ఊరుకోవటంతో బాధలో గిలగిల్లాడింది. ముందు గదిలోకి వచ్చి అరచేతుల్ని చూసుకుంది.

"ఒరే నేను నీకు తల్లినిరా! ఇదో ఈ చేతుల్లోనే పెరిగావు. ఈ చేతులే బాగా లేకుంటే. ఈ చేతులే నిన్ను నిర్లక్ష్యం చేసి సరిగ్గా పెంచకపోయి ఉంటే మవ్వో దోపిడీదారు, దొంగ, రౌడి అయ్యేవాడివి. నీలో అణువణువు పెరగటానికి ఈ చేతులు చేసిన కష్టం చాలా ఉందిరా. చెయ్యి బాగా లేదనటం మీ నుండి దూరంగా పంపటానికి సాకు మాత్రమే. అంత అర్థం చేసుకోలేనా! నా నీడే మీకు భరింపరానిదిగా ఉన్నప్పుడు ఇంకెందుకు ఇక్కడ ఉండాలి. ఎంతకాలమిలా"

నిందుకున్న కళ్ళను పమిట చెంగుతో అద్దుకుంది.

ఏం ఆశించి భర్తో చోట తనో చోట ఉంటున్నారు. ఈ పిడికెడు మెతుకుల కోసమేనా?

హు— కొడుకులు కన్నప్పుడే సంబరం. తలకొరివి పెట్టటానికి తప్ప మరి దేనికీ పనికిరారు.

"అవును త్యాగం త్యాగం అంటారు. కన్నందుకు అన్నమేసి నాలుగాకులు చదువు చెప్పించటమే త్యాగమా! మీ సుఖాల్లో నుండి మేం పుట్టాం. గర్భంలో పిల్లలు రూపుదిద్దుకోవటం జన్మనివ్వటం నేమరాలిటే. ఇందులో అపూర్వం ఏముంది?"

కన్నవారిని ఈ ధోరణిలో ప్రశ్నిస్తుంటాడు ప్రతి కొడుకు.

"నిజమే. కాని పిల్లల్ని కనేటప్పుడు వాళ్ళతోపాటు కన్న కలలు, కట్టుకున్న కోటి ఊహ మేడల మాటో? తొలిసారిగా బుడిబుడి అడుగులేస్తుంటే ఆ తల్లి కళ్ళలో ఉద్భవించిన ఆనందపు కాంతులను విలువ కట్టగలరా? అందించిన ప్రేమా ఆప్యాయతలు తిరిగి వాళ్ళ నుండి ఆశించటం తప్పా?

ఆలోచిస్తూ తిరుపతి వెళ్ళిపోయేవరకు ఆ ఛాయల్లోకి వెళ్ళలేదు అతనెళ్ళిపోయాక "అత్తమ్మా అన్నానికిరా! త్వరగా తినేసి పాపకు టిఫిన్ పట్టుకెళ్ళు" ఆ పిలుపులో మృదుత్వం లేదు. ఆర్డర్ జారీ చేసినట్టు ఉంది.

స్కూల్లో చదువుతున్న ఆరేళ్ళ మనవరాలికి భోజనం పట్టుకెళ్ళటం రామలక్ష్మి దినచర్యలో ఒక భాగం. ఈ ఫలితాన్ని ఆశించే ఇంట్లో సహాయంగా ఉంటుందని తల్లిని తన దగ్గరుండమన్నాడు తిరుపతి. ఈ ఆలోచన కొంత పార్వతిది. ఆ ఇంట్లో ఒక మనిషే అయినట్టే కాని స్వతంత్రంగా పెట్టుకు తినే అధికారం లేదు. పార్వతి పిలిచి పెట్టాల్సిందే.

కిచడి, పెరుగు చట్నీ చూడగానే గబుక్కున భర్త జ్ఞాపకం వచ్చాడు.

ఎప్పుడూ ఈ రకమైన పదార్థాలే చెయ్యమనేవాడు. చేసిన రోజు తెగ మెచ్చుకుంటూ నాలుగు పుటలన్నా భోంచేసేవాడు. ప్చ్ ఇప్పుడేం చేస్తున్నాడో ఏమో? ఆయనకి ఏ విధంగా కావాలో తనకు తప్పితే ఇంకెవరికి తెలుస్తుంది.

భర్త ఆలోచనలతో ముద్ద గొంతు దిగలేదు.

అన్యమనస్కంగానే స్కూల్‌కు బయలుదేరింది. పైన ఎండ తలను మాడ్చేస్తుంది. ఆకుల్లాంటి చెప్పులు, తలపై కప్పుకున్న చీర చెంగు ఆ వేడిబారి నుండి ఆమెను కాపాడలేకపోతున్నా గ్రహించే స్థితిలో లేదామె. అంతకుముందు జరిగిన సంఘటనతో బాగా హర్ట్ అయి వుండటంవల్ల భర్తను చూడాలనే కోరిక బలీయంగా ఏర్పడింది. ఆమెను ఓదార్చే, ఆమె కన్నీళ్ళు తుడిచే ఆత్మీయుడతనే. బంగారు నగలు కొనివ్వకపోయినా ఆమె కంటతడి చూడలేదు. పేదరికంలో మమతల నిధులిచ్చాడు.

తనకంటూ ఓ ఇల్లు. తన భర్త ఇదే సర్వస్వం అనుకుంటూ ఇంతకాలం తృప్తిగా రోజులు వెళ్ళబుచ్చింది. ఇప్పుడేముంది భర్త ఉండి దూరమయ్యాడు.

స్కూల్ వదిలే టైం అవటంతో గబగబా అడుగులేసింది స్కూల్‌వైపు.

* * *

ఊపిరి సలిపేలా దగ్గు వచ్చి ఉక్కిరిబిక్కిరయి నిద్రలో నుండి మేల్కొన్నాడు పాండురంగం.



## గొప్పవారి పుస్తకాలు

మనిషి గొప్పవాడయితే అతని గొప్ప తనాన్ని వేనోళ్ళ పొగుడుతుంటారు. పదిమందికీ ఆ వ్యక్తి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవడం కోసం ప్రచారం చేస్తారు. వారి జీవితాలు, గొప్పతనాలు పుస్తకాలుగా వెలువరిస్తుంటారు. ఆ పుస్తకాలు మానవాళికి ఒక ప్రేరణగా నిలుస్తాయి. అబ్రహం లింకన్ జీవితం మీద ఇంగ్లీషు భాషలోనే దాదాపు అయిదు వేల గ్రంథాలు వెలవడ్డాయి. ఇక రష్యన్ మహా రచయిత టాల్‌స్టాయ్ గురించి చెప్పుకుంటే ఆయన జీవితంపై 23 వేల పుస్తకాలు, 56 వేల వ్యాసాలు అచ్చయ్యాయట.

చాలా సేపటివరకు దగ్గుతూనే ఉండిపోయాడు. నోరు ఎండుకుపోయి బాగా దాహం వేయసాగింది.

అర్ధరాత్రుల పూట తనకు మెలకువ రాగానే తనతోపాటు లేచి "ఏం కావాలని" అడిగే భార్య గొంతు వినిపించకపోవటంతో

"లక్ష్మీ" పిలిచాడు.

సమాధానం లేదు.

"లక్ష్మీ కాసిని మంచినీళ్ళివ్వు"

ఎవరు లేచిన అలికిడి వినిపించకపోవటంతో తలతిప్పి పక్కకు చూశాడు. అప్పుడు కాని గుర్తురాలేదాయనకు. తను తనింట్లో లేడని, తన పక్క భార్యలేదని.

ఒక్కసారిగా ఆయనను నిరాశా నిస్పృహలు చుట్టుముట్టాయి. మంచినీళ్ళకని లేవబోయాడు. నీరసంగా అనిపించి లేవలేకపోయాడు. ఆ రోజు మూడుగంటలు రేషన్ షాప్‌లో క్యూలో నిలుచోవటం వల్ల కాళ్ళు పచ్చి పుండ్లయినాయి. రామలక్ష్మి ఎప్పుడూ మరువకుండా నీళ్ళ చెంబు, గ్లాసు పెట్టేది. ఆయనకు సంబంధించిన పనులన్నీ ఆమే చేసిపెట్టేది. ఇంకా ఆ పనులన్నీ అలవాటు కాలేదు పాండురంగానికి.

ఎలాగోలా లేచి వంటింట్లోకి వెళ్ళి నీళ్ళు తాగి వచ్చి పడుకున్నాడు. ఆ తరువాత అతనికి నిద్రపట్టలేదు. ఎప్పుడూ ఇంతే. ఏ తెల్లారుజామునో మెలకువ వచ్చేది. ఆయనతోపాటు రామలక్ష్మి లేచేది. ఇద్దరూ తొలికోడి కూసేవరకు పిల్లల గురించో, ఆ నెల ఖర్చుల గురించో, లేకుంటే తమ వైపు బంధువుల గురించో మాట్లాడుకునేవాడు. పగలంతా రామలక్ష్మికి పని ఆయనకు ఉద్యోగమేకాక పొలం చూసుకోవాలి. రాత్రి అన్నం తినగానే కునుకు వచ్చేది. తెల్లవారి వేళలోనే ఏకాంతం, ప్రశాంతత చిక్కేది. ఆ మరునాడు రోజుకు సరిపడేంత శక్తిని చేకూర్చుకునేవారు. భార్య సన్నిధిలో అతను ఆ కాస్సేపు ప్రపంచాన్ని, బతుకు ఆరాటాలని మరచిపోయేవాడు.

నిరాశా, నిస్పృహ, నిర్లిప్తత లాంటి భావాలెప్పుడూ కలుగలేదు.

లేమితనాన్ని కూడా సరిపెట్టుకొని సర్దుకుపోయే అనుకూలవతిగా — తల్లిగా, చెల్లిగా, ప్రియురాలిగా మెలగుతూ—

తన ప్రతి అడుగువెనుక — ఆమె అడుగు

ప్రతి పని వెనక — ఆమె ప్రోత్సాహం

ఈ జీవన సమరంలో ఏ కొంచం విజయం సాధించినా కారణం — ఆమె

కొంచెం ఒళ్ళు వెచ్చబడితే నానా హంగామా చేసే రామలక్ష్మి గుర్తొచ్చింది.

"లక్ష్మీ ఇప్పుడు నువ్వుంటే ఎంత బాగుండు" బేలగా భారంగా అనుకున్నాడు.

పాండురంగంలోని ప్రతి అణువణువు భార్యకోసం, ఆమె చల్లని స్పర్శ కోసం తపించసాగింది. ఆ తపనలో కామం లేదు. ఇది శారీరకమైన వాంఛ కాదు. నలభై సంవత్సరాలుగా కలిసి ఉన్న ఆమె నుండి దూరంగా ఉండటం చాలా కష్టంగా ఉంది. రోజూ సేదతీర్చుకునే వడి లేకపోవటం

సమస్తం కోల్పోయిన నిర్భాగ్యుడిలా ఫీలవసాగాడు.

* * *

కంచంలోని అన్నాన్ని కెలుకుతూ కూర్చున్నాడు పాండురంగం. జ్వరంతో రెండు మూడు రోజుల నుండి అంతంత మాత్రానే తినటంవల్ల కడుపు నిండటంలేదు. బాగా ఆకలవుతుంది. తినబోతే నోరంతా చేదు. శ్రీనివాస్‌కు చెబితే డాక్టర్‌కు చూపించుకోమని పది రూపాయలిచ్చాడు. ఆ తరువాత పట్టించుకోలేదు. లలిత కనీసం ఎలా ఉందని కూడా అడగలేదు.


ఒంట్లో జ్వరం ఉన్న మూలానేమో అన్నం సహించడంలేదు. కారం ఎక్కువ ఉన్న పదార్థాలు తినాలనిపిస్తుంది. ప్రత్యేకంగా చేసిపెట్టమని ధైర్యంచేసి అడగలేకపోతున్నాడు.

బలవంతాన ఓ ముద్ద మింగాడు. నోట్లో నిరూరింది. కడుపులో తిప్పి భళ్ళున వాంతి చేసుకున్నాడు.

''అమ్మా తాతయ్య కక్కాడే'' చిన్న అరుస్తూ. వెళ్ళి తల్లితో చెప్పాడు. పుట్టింటికి వెళ్ళడానికి తయారవుతున్న లలిత పెద్దగా విసుక్కోసాగింది.

''అంత దిగపోతే ఎందుకు కక్కసంగా గొంతు మట్టం మింగాలి. రెండు రోజులు ఉపవాసం చేసి కడుపు మాడితే ఉన్న జ్వరం పోతుంది. ఆ కక్కేదేదో బయట కక్కాలి. ఆయనగారికి సేవలు చేయటానికి, గలీజంతా ఎత్తేయటానికి ఇక్కడ పనిమనుషులు లేరు. వంటగదంతా పాడయింది. ఎవరు కడగాలి? పాతాళం దాక లోతుకుపోయిన నీళ్ళు చేదాలంటే రెక్కలు ముక్కలవుతున్నాయి. పొద్దున లేచిన దగ్గర నుంచి పండేదాక బండెడు చాకిరి. ఈ ఇంటికి పని మనిషినయ్యా! ఛీఛీ పాడు వాసన...''

వింటున్న పాండురంగం మనసు



విపుక్కుమంది. సిగ్గు అవమానంతో కుంచించుకుపోయాడు. ఇంతవరకు ఎవరిచేతా మాటపడకుండా బతికాడు. అలాంటి మాటలు ఎదుర్కొనే పరిస్థితే రాలేదు. ఎవరికీ భారం కాకుండా బతకాలనుకున్నాడు.

ఎంత ఆపుకుందామన్నా కన్నీళ్ళు పొంగుకొచ్చాయి. ఆ క్షణంలో ఆ ఇంటి నుండి వెళ్ళిపోవాలన్నంత ఉక్రోషం వచ్చింది. వణికే చేతులతో అంతా ఎత్తాడు. సానుభూతి, జాలి ఈ పదాలకర్థం తెలీకుండా. మామగారనే గౌరవం లేకుండా గొణుగుతున్న లలిత మాటలకు రోషంతో బావిలో నుండి నీళ్ళు చేది శుభ్రంగా కడిగేశాడు. చూస్తూ కూడా వద్దనలేదు లలిత.

ఏ పనీ చెయ్యకుండా ఊరికే తిని కూర్చుంటున్న పాండురంగం తన ఇంటి ధనరాసులన్నీ దోచుకుంటున్నట్టు కోపం.

ఆ ఇంటి నిర్మాణానికి ఒకప్పటి ఆయన కృషి ఉందని, ఓ పరమాణువుకు రూపం కల్పించి మనిషిగా తీర్చిదిద్ది, ఏ భర్తనయితే నా వాడని స్వార్థపడుతుందో భర్త ఆ స్థితికి రావటానికి అతని అపారమైన దీక్ష ఉందనీ, ఏ సంపాదన చూసి మురుస్తుందో అది భర్త తండ్రి పెట్టిన భిక్షేనని గ్రహింపునకు రాలేదు. ఈ ప్రపంచంలో అందరూ ఇంతే. మొగుడు కావాలి. కాని ఆ మొగుడి ప్రాణదాతల విషయం పట్టదు.

లలిత పిల్లల్ని అత్తారింట్లో వదిలిరావటానికి వెంటపోయాడు శ్రీనివాస్. ఇల్లంతా ఖాళీ అయింది పాండురంగం మదిలాగే — బలంగా ఊపిరి పీలుస్తూ నవారు మంచంలో పడుకున్నాడు.

పెరట్లో నుండి అలలు అలలుగా తేలి వచ్చే గులాబీల సుగంధం అతన్ని సేదతీర్చలేకపోతోంది.

మూసిన కనురెప్పల చాటు చీకటంతా కదిలి—

హృదయాంతరాలలో భావోద్వేగంతో కలిసి—

సముద్ర కెరటాల్లా ఎగిసిపడే ఆరాటం తపన ఒక్కటై—

ఓ రూపంగా నిలిచాయి.

మల్లెపూవు మాధుర్యమంతా మంచితనంతోనూ—

మంచిగంధం పరిమళం లాంటి ఆప్యాయతతోనూ—

వెన్నెలకన్నా చల్లనైన ప్రేమతోనూ?

వడిలోకి తీసుకుని ఆ అమృతమూర్తి అనురక్తితో నుదిటిన స్పర్శించింది. ఆ స్పర్శలో ప్రస్ఫుటమవుతున్న భావామృతానికి విచలితుడై — ఎక్కడ వదిలితే వెన్నకుండలా పగిలి చేజారిపోతుందన్నంత భయంతో ఆ చేతిని గట్టిగా పట్టుకున్నాడు.

అది కల కాదు.

మట్టిగాజులున్న మరో చెయ్యి అతని ఎదను సవరించింది. కళ్ళు విప్పి చూశాడు.

"లక్ష్మి" అది ఆనందమో ఆవేదనో గొంతు పూడుకుపోయింది.

వంటరి బాటసారికి తోడు దొరికింది. వేదనతో బరువెక్కిన హృదయ భారం

ం. మీ వాళ్ళకి రాయి ఈ సంగతి'' అన్నాడు శ్రీధర్.

"మీ వాళ్ళు ఒప్పుకోకపోతే?'' అవడిగింది జలజ.

"ఎందుకు ఒప్పుకోరు? ఇదివరలో తల్లిదండ్రులు తమకున్న సర్వస్వాన్ని పిల్లలకిచ్చి, చదువు చెప్పించేక, ముసలి తనంలో పిల్లలమీద ఆధారపడేవారు. చదువులలో, పిల్లల పెళ్ళిళ్ళ విషయాలలో పెద్దరికం తీసుకునేవారు. నైతికంగా ఆ హక్కు వాళ్ళకి ఉందనిపించేది. తన తల్లి దండ్రులని వదిలేసినట్టు, నేమా తనని వదిలేస్తానేమోనని భయపడ్డాడు నా తండ్రి. ఇది పొరపాటు కాదు వివాదాస్పదం. ఏది ఏమైనా అది ఆనవాయితీ సంకెళ్ళను త్రెంచింది. నిన్ను పెళ్ళి చేసుకోవడానికి వాళ్ళకి ఏమీ అభ్యంతరం ఉండకూడదు'' అన్నాడు శ్రీధర్.

గోముగా శ్రీధర్ కళ్ళలోనికి చూసి, జుత్తుని వెనకి విదిలిస్తూ, మరోసారి కిసుక్కున నవ్వింది జలజ.

ఉదయిస్తున్న చంద్రుని కాంతిలో జలజ పలు వరస మెరిసింది.

*

